జాతీయ నాయకత్వంపై ఒత్తిడి చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికుల నూతన వేతనాలు అమలుకై ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్ స్థానిక నాయకులు జాతీయ నాయకులపై ఒత్తిడి చేయాలని స్టీల్ సిఐటీయు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి అన్నారు. స్టీల్ సిఐటియు కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశంలో రామస్వామి మాట్లాడారు. దేశవ్యాప్తంగా స్టీల్ కార్మికులు ఈనెల 29, 30 సమ్మె నోటీసు ద్వారా యాజమాన్యానికి హెచ్చరిక పంపించారని దీనిలో ప్రధాన డిమాండ్‌గా ఉన్న విశాఖ స్టీల్ కార్మికులకు నూతన వేతనాలు అమలు అనే అంశం ఉందని ఆయన అన్నారు. కనుక ఈనెల 20వ తేదీన జరుగనున్న ఎన్‌జెసిఎస్ సమావేశంలో ఒత్తిడి చేయాలన్నారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటీయు నాయకులు బి.అప్పారావు, టివికె రాజు, బిఎన్ మధుసూదన్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పగ్గాలు షర్మిలకు అప్పగించడం హర్షనీయం

విశాలాంధ్ర - చింతపల్లి: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వైయస్ షర్మిలను నియమించడం హర్షణీయమని ఆ పార్టీ ఆదివాసి విభాగం రాష్ట్ర కో కన్వీనర్ వంతల గోపీనాథ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైయస్ షర్మిలకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పగ్గాలు అప్పజెప్పడం అభినందనీయమని తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ఆమె నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. రాజన్న బిడ్డ షర్మిల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. ఆమె రాకతో పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయమని, తెలంగాణలో మాదిరిగానే రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లోను కాంగ్రెస్ పార్టీ జై కేతనం ఎగురవేసి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

వి.మాడుగుల: దేశ అత్యున్నతమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైయస్.షర్మిల నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చిందని మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పడాల కొండలరావు తెలిపారు. బుధవారం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడ బండిరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మైలపల్లి యేసురాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మైచర్ల జగ్గారావు, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు ఆర్లి ధనుంజయ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ తీర్థ కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారిని పెట్రోలియం స్టాండింగ్ పార్లమెంటరీ కమిటీ దర్శించుకుంది. వీరికి కార్యనిర్వహణా ధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో గల దేవాలయాల్లో పరిశుభ్రత కొరకు భారత ప్రధాని పిలుపుమేరకు స్వచ్ఛ తీర్థ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు, ఏఈఓ సూర్య భ్రమరాంబ, పాలూరి నర్సింగరావు, ఏఈ శ్రీహరి రాజు, పర్యవేక్షణ అధికారి కనకరాజు, పిఆర్ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డ్ ములగాడ సచివాలయం పరిధిలో గల ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా బుధవారం ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య పాల్గొని వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ జగదీశ్, మెడికల్ ఆఫీసర్ తెలక్, గులిగిందాల కృష్ణ, పెద్దాడ రమణ, జగన్నాథం, సన్యాసిరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక

విశాలాంధ్ర - యస్.రాయవరం: గ్రామాల అభివృద్ధి కోసం ముందస్తుగా ప్రణాళిక తయారు చేసుకోవాలని రిసోర్స్ పర్సన్ గుడివాడ పంచాయతీ కార్యదర్శి చిన్నం నాయుడు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాల యంలో మండలంలో గల గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అధ్యక్షతన గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత సమయంలో ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఏవో రామరాజు, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు రమేష్ బాబు, లక్ష్మణరావు, రామిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కర్రి సత్యనారాయణ, సర్పంచులు ధూళి శీను బాబు, మల్లె లోవరాజు, మైలపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రక్తదానం చేయడం ఒకరికి ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. బుధవారం సామాజిక సమతా సంకల్పం మహోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసినట్లయితే మన శరీరంలో రక్తం తగ్గకపోగా కొత్త రక్తం చేకూరుతుందన్నారు. ఆరోగ్యవంతులైన వారందరూ రక్తదానం తప్పక చేయాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి.హేమంత్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, డిఆర్‌డిఏ పి.డి. శచీదేవి, ఏపిడి డైజీ, సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, డివిఎంసి మెంబర్ బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొర్లె రామనాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పరవాడ: భారత జనతా పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు జన్మదిన వేడుకలు పరవాడ మండల కేంద్రంలో బుధవారం వైభవంగా జరిగాయి. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో రామునాయుడు కేకు కత్తిరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు చీరలు, వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి పార్టీ అభిమానులు మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి రామునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వరరావు, పార్టీ నాయకులు నమో సోమశేఖర్, మోసా రామకృష్ణ, రామునాయుడు, వెన్నెల నూకరాజు, అప్పారావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు నందమూరి తారకరామారావు వర్ధంతి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా 75వ వార్డు, సీతానగరం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గురువారం నివాళులర్పించనున్నారు. గాజువాక నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి చేతుల మీదుగా పేదలకు చీరలను పంపిణీ చేయనున్నట్టు నాయకులు తెలిపారు.

5 తరాలకు చెందిన కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని మంగవరం గ్రామంలో దేవవరపు కుటుంబానికి చెందిన 5 తరాల కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దేవవరపు అప్పారావు వంశ వృక్షంగా సుమారు 300 మంది కుటుంబ సభ్యులు ఒక చోట కలిశారు. కుటుంబ సభ్యులంతా ఒకరిని ఒకరు పరిచయం చేసుకుంటూ రోజంతా కబుర్లతో కాలక్షేపం చేశారు. మంగవరం గ్రామంలో బొడ్డా రాములు పొలంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం దేవవరపు అప్పారావు మనుమలు అప్పన్న దొర, శ్రీను చేతుల మీదుగా కొనసాగింది. కుటుంబాలలో పేరు ప్రఖ్యాతలు పొందిన పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవవరపు రాజేష్ ఖన్నా, దివాణం, కట్టా బాబ్జి, దేవవరపు కన్నారావు, రామారావు, రమణారావు, వీసం శ్రీను, వినపాత్రుని సత్యనారాయణ, బొడ్డా ధర్మారావు, బుజ్జియ్య తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో 19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన విశ్వజ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కోరారు. విజయవాడలో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ నిర్వహణపై సర్క్యూట్ హౌస్‌లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బుధవారం ఉదయం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలోని 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ఇందులో ధ్యాన మందిరం, 10 వేల పుస్తకాలతో గ్రంథాలయం, వచ్చదనం, ఫౌంటైన్స్ తదితర వసతులతో చారిత్రాత్మక కట్టడంగా రూపొందించడం జరిగిందని అన్నారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - నక్కపల్లి: ఈ నెల 18 నుండి 19 తేది వరకు మండలంలో సర్పంచులు, ఉప సర్పంచులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమాలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక, జిపిడిపి, బిపిడిపిలపై మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను ఉదయం 10.30 ని.లుకు ఎంపిడివో మీటింగ్ హాల్‌మో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులు, ఉప సర్పంచులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎంపిటిసిల తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

వారపు సంతల్లో సేరు బుడియా సందడి

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని గిరిజనులు ఘనంగా పండగ వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ పండగ సందర్భంగా మండలంలోని కించమండ వారపు సంతలో గిరిజన సంప్రదాయమైన షేర్ బుడియా ,సోబోరి నృత్యం చేస్తూ వారపు సంతలో గిరి యువత విచిత్ర వేషధారణతో సందడి చేశారు. వారపు సంతల్లోని ప్రతి దుకాణం వద్ద సోబొరి నృత్యం చేస్తూ చందాలను వసూలు చేశారు. డప్పు వాయిద్యాలతో షేర్ బుడియ ,సోబరి నృత్యం చేయడంతో వారపు సంతలో సందడి నెలకొంది.

ప్రతిభా సామర్థ్యానికే పట్టం..

- పనిచేయని రాజకీయ మంత్రాంగం...!

- ఏయూ వీసీగా

ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎంపిక ప్రక్రియలో అభ్యర్థి ప్రతిభ, సామర్థ్యాలకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారు. మరో మారు ఏయూ వీసీగా ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డిను నియమించారు. దీంతో వీసీ ఎంపికపై ఇప్పటివరకు ఉన్న సస్పెన్స్‌కు తెరపడింది. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా వీసీ ఎంపికలో రాజకీయ సామాజిక వర్గ సమీకరణలు కీలకంగా నిలుస్తాయనే అంచనాలు తలకిందులు చేస్తూ సీఎం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. రాజకీయాలతో ముడి పెట్టకుండా ఏయూ బంగారు భవిష్యత్తుకి బాటలు వేస్తూ సరైన వ్యక్తికి వైస్ ఛాన్సలర్ పదవి ఇచ్చారంటూ విద్యా వర్గాల్లోని వారు తమ సంతోషం వెళ్లిబుచ్చారు.

- అడుగడుగునా అడ్డంకులే

ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి వైస్ ఛాన్సలర్‌గా నియామకం జరగకుండా పలువురు ఆది నుంచి అడ్డు పుల్లలు వేస్తూనే వచ్చారు. తొలిసారి వీసీగా నియమించే క్రమంలో డైరెక్ట్‌గా అడ్డుకోకుండా ఏ యూనివర్సిటీలో పనిచేస్తున్న వారు ఆ యూనివర్సిటీ వీసీగా నియమించకుండా ఉంటే బాగుంటుందని వ్యూహాత్మకంగా ప్రసాద్ రెడ్డికి అడ్డుకట్ట వేయాలని భావించారు. కానీ అది జరగకపోవడంతో

ఈసారి వీసీ పోస్టు రాకుండా తమ శాయశక్తులు ఒడ్డి పావులు కదిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ఒక మంత్రి నియామకాన్ని డైరెక్ట్‌గా వ్యతిరేకించకుండా బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ఏయూ వీసీగా నియమించాలని పట్టుబట్టగా, ఆచార్య ప్రసాద రెడ్డి వ్యతిరేకులంతా ఆయనతో చేరి ఆ ప్రతిపాదనకు వంతపాడారు. ఈ కారణంగానే ఏయు వీసీ ఎంపిక ప్రక్రియ ఆలస్యం అయినట్టు తెలుస్తోంది. కొంతమంది అధికార వైసీపీ నాయకులతో పాటు సొంత సామాజిక వర్గానికి చెందిన వారు కూడా ఆచార్య ప్రసాద రెడ్డి నియామకాన్ని అడ్డుకోవడానికి శత విధాలా ప్రయత్నాలు చేశారు.

విమర్శలపై మౌనం..
పదవి కోసం ప్రాకులాడ లేదు ..!

గతేడాది నవంబరు 24వ తేదీతో వీసీగా పదవీకాలం పూర్తయిన తర్వాత ఆచార్య ప్రసాద రెడ్డి పూర్తిగా ఏయూలో జరుగుతున్న పలు విషయాలను పట్టించుకోవడం మానేశారు. తన పని తను చూసుకుంటూ తన విభాగానికే పరిమితమయ్యారు. ఆ రోజు నుంచి నేటి వరకు ప్రతిరోజు అతనిపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నా వాటికి మౌనమే సమాధానంగా మిన్నకుండిపోయారు. ఏయూ వీసీ పోస్ట్‌కు సెర్చ్ కమిటీ సిఫార్సు చేసిన జాబితాలో తన పేరు ఉన్నప్పటికీ వీసీ పోస్ట్ కోసం ప్రాకులాడలేదు. చాలామంది ప్రయత్నిస్తున్నారు మీరు ప్రయత్నం చేయండి అని ఎవరైనా చెప్పినా సున్నితంగా తిరస్కరించేవారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీసీగా ఒకసారి అవకాశం ఇచ్చారని, అది తనకు చాలని వ్యాఖ్యానించేవారు. మరో మారు తనకు బాధ్యత అప్పగిస్తే పనిచేస్తానని, వీసీగా వేరొకరిని నియమించినా తను ఏమాత్రం బాధపడనని చెప్పేవారు. అతని నియామకానికి అడ్డుకునేలా కొంతమంది చేసిన ప్రయత్నాలు తెలిసినప్పటికీ ఇప్పుడు నాకు ఒక పదవి రాకుండా అడ్డుకోగలరేమోగానీ, తన ప్రతిభను అడ్డుకోలేరు కదా అంటూ దీమా వ్యక్తం చేసేవారు. ఏది ఏమైనప్పటికీ తొలిసారి వీసీగా మూడేళ్ల పదవీకాలంలో వర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి అవిశ్రాంతంగా పాటుపడిన ఆచార్య ప్రసాదరెడ్డి రెండోసారి వీసీగా ఏయూ ఉన్నత శిఖరాలకు నిచ్చెన కాగలరని విద్యా వర్గాలు ఆశిస్తున్నాయి.

20న రా.. కదిలి రా బహిరంగ సభ

విశాలాంధ్ర - అరకులోయ: ఈనెల 20వ తేదీ శనివారం అరకు అరకులోయ నియోజకవర్గంలోని జైపూర్ జంక్షన్ వద్ద నిర్వహించ తలపెట్టిన రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేద్దామని గిరిజన ప్రాంత నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు పిలుపునిచ్చారు. అరకు నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అధ్యక్షతన, నియోజకవర్గ ఇన్చార్జ్ సివేరి దొన్నుదొర, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఓ ప్రైవేటు అతిథి గృహం అక్షయ ఇన్ సమావేశ మందిరంలో అరకులోయలోని క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్టీ రిజర్వాడ్ నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొన్నారు. పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, రంపచోడవరం మాజీ శాసనసభ్యులు, ఇన్చార్జి వంతల రాజేశ్వరి, మాడుగుల మాజీ శాసన సభ్యులు గవిరెడ్డి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ , పార్వతీపురం ఇన్చార్జి గొర్రెల విజయచంద్ర , చోడవరం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు మాజీ మంత్రి మణికుమారి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి లు బొర్రా నాగరాజు, ఎం వి ఆర్ ప్రసాద్, వీరేష్ చంద్ర దేవ్ గంటా నూకరాజు, పాడేరు పరిశీలకులు రాజమండ్రి నారాయణరావు, ఎర్ర వేణుగోపాల్ నాయుడు ఈ సమావేశంలో ముఖ్య నేతలుగా పాల్గొన్నారు. అరకులోయ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ ఈ నెల 20న శనివారం జరిగే రా కదిలి రా బహిరంగ సభను అరకులో తెలుగుదేశం పార్టీ విజయానికి సంకేతమివ్వాలని ఆయన వ్యాఖ్యానించారు. భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు, గిరిజన ప్రజలంతా హాజరయ్యేలా జన సేకరణ సమాయత్తం చేయడంలో ప్రతి ఇంచార్జ్ కీలక భూమిక పోషించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, టీడీపీ సీనియర్ నాయకులు బూర్జా లక్ష్మి, బొరి బొరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడనున్న కార్పొరేటర్లు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో సంక్రాంతి పండుగ తర్వాత వైసిపికి అసమతి మరింత అధికమైంది. విశాఖలో దక్షిణ నియోజకవర్గంలో వైసిపి కార్పొరేటర్లు మరోసారి అసమ్మతి గళం వినిపించారు. ఇప్పటికే పార్టీకి రాజీనామా చేసిన సీతం రాజు సుధాకర్‌తో పలువురు కార్పొరేటర్లు బుధవారం దసపల్లా హోటల్లో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసుపల్లికి దక్షిణంలో వైసిపెట్టే ఓడించి తీరుతామని స్పష్టం చేశారు. విశాఖలో వైసిపిని పలువురు కార్పొరేటర్లు త్వరలో వీడుతారని, విశాఖలో వైసిపి పార్టీని ఖాళీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని సుధాకర్ ఈ సందర్భంగా చెప్పడంతో వైసిపి వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇటీవల కౌన్సిల్ సమా వేశంలో పలువురు జనసేన కార్పొరేటర్లు మేయర్ పై అసమ్మతి తీర్మానం పెడతామని హెచ్చరికలు చేసిన నేపథ్యంలో సంక్రాంతి పండగ ముగిసాకే వైసీపీలో అసమ్మతి వర్గమంతా జీవీఎంసీ మేయర్ పీఠంపై కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. ఈ నెలాఖరులోగా దాదాపు 20 మందికి పైగా వైసిపి కార్పొరేటర్లు పార్టీని వీడుతారని, వెంటనే అవిశ్వాస తీర్మానం కు నోటీస్ ఇస్తారని జోరుగా ప్రచారం సాగుతుంది.

త్వరలో జీవీఎంసీ మేయర్ పీఠంపై అవిశ్వాస తీర్మానానికి మొదలైన ప్రయత్నాలు

దక్షిణం ఎమ్మెల్యే వాసుపల్లిపై సీతంరాజు సుధాకర్ ఫైర్....

అన్ని నియోజకవర్గాల్లో వైసిపి అసమ్మతి కార్పోరేటర్లను కూడగట్టే పనిలో టీడివి, జనసేన తో పాటు ఇటీవల వైసిపి పార్టీని వీడిన సీతంరాజు సుధాకర్, వంశీకృష్ణ వెంటే వైసిపి కార్పొరేటర్లు అంతా ఉన్నట్లు ఇప్పటికే తెలుస్తుంది. బుధవారం మీడియా సమావేశంలో సుధాకర్ కూడా ఇదే అస మతి గలాన్ని గట్టిగా వినిపించారు. దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వాసుపల్లి సీనియర్ వైసీపీ నేతలను, కార్పొరేటర్లను పక్కన పెట్టారని అందుకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లికి చెందిన వైజాగ్ డిఫెన్స్ అకాడమీ రామబాణం కాలేజీలో మద్యం బాటిల్లు, కోళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి పై ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 400 మద్యం బాటిళ్లు ఎమ్మెల్యేకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో పలువురు వైసిపి కార్పొరేటర్లు విశ్లారి భాస్కరరావు, ఉరికూటి నారాయణరావు, బిపిన్ జైన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - మునగపాక: గణపర్తి హై స్కూల్ ఆవరణలో 1993-94 విద్యార్థులు ఒకే వేదికపై కలిశారు. తెలుగు పండిట్‌లు ఎం.మాధవ్‌రావు, ప్రభాకర్‌రావు, డ్రిల్ మాస్టర్ జె.బాబురావు, హిందీ పండిట్ జె.ఈశ్వరమ్మ, సైన్సు ఉపాధ్యాయులు పద్మావతి, ప్రైవేటు టీచర్లు కాండ్రేగుల జనార్ధన్, పెంటకోట వెంకట భాస్కరరావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 93 94 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

భజన బృందానికి సన్మానం

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం సిహెచ్ నాగాపురం గ్రామంలో మేలుకొలువులు భజన బృందానికి జనసేన నాయకులు రేగుబళ్ళ సాంబమూర్తి అమరావతి దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ గ్రామంలో ధనుర్మాసం ప్రారంభం నుండి ముగింపు వరకు తెల్లవారుజామున లేచి భక్తిశ్రద్ధలతో నెల రోజులు శ్రీరాముల వారి చిత్రపటాన్ని ఊరేగించుకుంటూ తిరిగారని, వారి సేవలను గుర్తించి సత్కరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో భజన బృందం ప్రెసిడెంట్ రామ్ గణేష్, మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, బొప్పన ప్రసాదు, సేనాపతి వరహాల బాబు, జనసేన నాయకులు గడెం దొరబాబు, దొరబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెదరామభద్రపురం గ్రామంలో ఇటీవల హత్యకు గురైన గంపల నూకరాజు కుటుంబాన్ని, గాయాల పాలైన వారిని ఎమ్మెల్యేలు గొల్ల బాబూరావు, కంబాల జోగులు పరామర్శించారు. కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావు, జెడ్పీటిసి లంకా సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, త్రిపర్ణ సత్యనారాయణ, త్రివర్ణ శ్రీను, వెంకటలక్ష్మి, చక్రవర్తి, చంటి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర - అనంతగిరి: ఎస్మా చట్టం ద్వారా అంగన్వాడీలకు ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానాలు రాసి ఇచ్చిన అంగన్వాడీలు బుధవారం సమ్మె నిర్వహిస్తున్న టెంటు వద్ద నుంచి సీడీపీవో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూనియన్ నాయకులు అధ్యక్షులు పి మంజుల, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.కళావతి, కొర్రా లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా చట్టం తీసుకొచ్చి షోకాజ్ నోటీసులు జారీ చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే చర్చలు జరిపి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు మండల కార్యదర్శి కిల్లో మోస్య, సాగార సుమిత్ర, పార్వతి, దూరు సంహిత, భాగ్యవతి, శాంతి, కన్యాకుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ బెయిల్ రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వేల కోట్ల అవినీతికి పాల్పడి 11కేసుల్లో ఏ 1 నింది తుడిగా ఉన్న జగన్ బెయిల్ విషయం మాట్లాడకుండా చంద్రబాబు గురించి రాష్ట్ర పరిశ్రమలు శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని జనసేన 22 వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పటి ప్రతిపక్ష నేత జగన్, నేడు ముఖ్యమంత్రి అని, ఇది అమర్నాథ్ మరిచిపోయి, చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి బెయిల్ లో ఉన్న అతనిని అరెస్టు చేయాలని పేర్కొనడం హాస్యస్ప దంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి 11 కేసుల్లో, 48 వేల కోట్ల రూపాయల అవినీతి పాల్పడ నట్టు సిబిఐ నిర్ధారించిందని, చంద్రబాబును అలా నిర్ధారించారా అని ప్రశ్నించారు. జైల్లో ఉండాల్సిన జగన్ బయట ఎలా తిరుగుతున్నారని ఈ డీ అధికారులు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. అసలు 11 కేసులో ఏ1 ఉన్న జగన్ బయట ఉన్నాడని, ముందు ఆయన బెయిల్ రద్దు చేయా లన్నారు. బెయిల్ పై ఉండి బాబాయి హత్యలో జగన్ కీలక పాత్ర పోషించాడని, అది మంత్రికి తెలియదా అన్నారు. 11 కేసుల్లో నిందితుడుగా జగన్ కోర్టు వెళ్లడం లేదని, ఐదేళ్ల నుంచి మగ్గి పోతున్న దళి తుడు కోడి కత్తి శ్రీను కేసులో సాక్షిగా కోర్ట్ కి రమ్మని డిమాండ్ చేయాలని మంత్రి అమర్ ను కోరారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ ఉన్న పార్టీ వైసిపి యే అని మండిపడ్డారు. ఇప్పుడు125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడుతున్నామని గొప్పలు చెప్తున్నారని , కనీసం ఒక దళిత బిడ్డ కోసం సమయం కేటా యించని జగన్ రెడ్డి కోసం అమర్ మాట్లాడకపోవడం దారుణం అన్నారు. ఉన్న సిటు పోయిం దని, ఎక్కడి నుంచి పోటీ చేస్తున్నావో చెప్పాలని సవాలు విసి రారు. పవన్ కళ్యాణ్, జగన్ లను విమర్శిస్తే రానున్న ఎన్నికల్లో వైసీపీ సీటు వస్తుందని అనుకోవడం భ్రమ అన్నారు. రేపు రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగి న బుద్ధి చెబుతారు అన్నారు. అమర్నాథ్ ఎక్కడ నిలబడిన జనసేన - టిడిపి ఓడించడం ఖాయం అన్నారు.

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

SBFC

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్య:యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 22 జనవరి, 2024 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

వైజాగ్ బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.43-9-205, గ్రౌండ్‌ఫ్లోర్, సుబ్బలక్ష్మీనగర్, రైల్వే న్యూకాలనీ, మోర్ సూపర్‌మార్కెట్ ఎదుట, విశాఖపట్నం-16, ఆంధ్రప్రదేశ్-530016
AP00143452, AP00431568, AP00449954, AP00486399, AP00488092

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యల మార్పులకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ కలిగియున్నది.)

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

విద్యాసంస్థలో మద్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కనుమ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కి చెందిన రామబాణం కళాశాలలో మద్యం, కోడి మాంసం చట్ట వ్యతిరేకంగా పంపిణీ జరిగిందని దీనిపై ఎక్సైజ్ నగర పోలీసులు చర్యలు తీసుకోవాలని వైకాపా రెబల్, మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతం రాజు సుధాకర్, రెబల్ వైకాపా కార్పొరేటర్లు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. బుధవారం దసపల్లా హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వాసుపల్లి తీరుపై ధ్వజమెత్తారు. తెలుగుదేశం నుంచి ఎన్నికై వైఎస్సార్సీపీలోకి పార్టీ ఫిరాయించిన వాసుపల్లి గణేష్ కుమార్‌కి చెందిన డిఫెన్స్ అకాడమీలోనే కనుమ పండుగ సందర్భంగా ఈ మద్యం, కోళ్ల పంపిణీ జరిగిందని, రామబాణం క్యాంపస్ గా వ్యవహరించే ఈ కళాశాలలో డిఫెన్స్ ఉద్యోగాలకు వెళ్లేందుకు శిక్షణ తీసుకునే విద్యార్థులు కూర్చునే తరగతి గదుల్లో 400 మద్యం బాటిళ్లు, బతికి ఉన్న కోళ్ల పంపిణీ చేస్తున్న వైనానికి సంబందించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ అయ్యాయని ఆరోపించారు. విద్యాశాఖ నిబంధనలకు, ఎక్సైజ్ పోలీసు నిబంధనలకు చట్ట వ్యతిరేకంగా వ్యతిరేకంగా జరిగిన ఈ వ్యవహారంలో మద్యం, కోళ్ల పంపిణీ చేస్తున్న సమయంలో ఎమ్మెల్యే గణేష్ కళాశాల పై ఫ్లోర్ లో ఉన్న కార్యాలయంలోనే ఉన్నారని,ఎమ్మెల్యే లెటర్ హెడ్ పై టోకెన్ నెంబర్లను ఆ టోకెన్లు ఉన్నవారికి మాత్రమే పంపిణీ జరిగిందని ఓ విద్యా సంస్థ భవనాలను ఈరకంగా వినియోగించడం ఏమిటని ప్రశ్నించారు. ఏ పార్టీకి సపోర్టు చేయకుండా తటస్థంగా ఉన్నవారిని గుర్తించి, వాసుపల్లి గణేష్ కుమార్ వారికి పండగ పేరుతో ఈ మద్యం, బతికిన కోడిని పంపిణీ చేసినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారని సీతం రాజు సుధాకర్ విమర్శించారు. 400 మద్యం బాటిళ్లు, బతికి ఉన్న కోళ్ల పంపిణీ చేస్తున్న వైనానికి సంబందించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ అయ్యాయని బాధ్యత గల ఎమ్మెల్యేగా ఇటువంటి పనులు చేయడం చట్ట పరంగా నేరమన్నారు. ప్రస్తుతం వైఎస్సార్సీపీలో ఉన్న వాసుపల్లి కి దక్షిణం టికెట్ ఇవ్వద్దని పార్టీలో పలువురు వ్యతిరేకులు అధిష్టానానికి ఇప్పటికే చెప్పారని తెలిపారు. వాసుపల్లి కి వ్యతిరేకంగా దక్షిణంలో అనేకమంది వైసీపీ కార్పొరేటర్లు వ్యతిరేకంగా ఉన్నారని త్వరలోనే వారు వైకాపా పార్టీని వీడి బయటకు వచ్చే పరిస్థితి ఉందన్నారు. త్వరలోనే మరో పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దక్షిణంలో వైకాపా పార్టీలో ఉన్న కార్పొరేటర్లను, సీనియర్ నాయకులను కార్యకర్తలను వాసుపల్లి గణేష్ కుమార్ ఎంతో నిర్లక్ష్యం చేయడం కాకుండా వారిని అనేక రకాలుగా అవమానపరుస్తున్నారని ఆరోపించారు. సీతంరాజు సుధాకర్ తో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, సిద్ధార్థ జైన్, ఊరుకూటి నారాయణరావు మాజీ కార్పొరేటర్లు కొప్పుల వెంకట్రావు, సీనియర్ నాయకులు జబ్బీర్, అక్బర్, మాస్టర్ జి తదితరులు కూడా త్వరలో వాసుపల్లికి వ్యతిరేకంగా పార్టీని వీడి రానున్నట్లు ప్రకటించారు.

2.5 కోట్లుతో కాలినడక వంతెన నిర్మాణం బాలల విజయం

విశాలాంధ్ర - పీఎం పాలెం: మధురవాడ కూడలి జాతీయ రహదారిపై చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఎదురుగా వచ్చే రెండు నెలల్లో 2.5 కోట్లు రూపాయలు నిధులతో 50 అడుగుల పొడుగు,10 అడుగుల వెడల్పు,22 అడుగులు ఎత్తుతో కాలినడక వంతెన నిర్మాణానికి ప్రభుత్వం,మహా విశాఖ నగరపాలక సంస్థలు శ్రీకారం చుట్టడం బాలల విజయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్)సభ్యులు గొండు సీతారాం అన్నారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే వేలాదిమంది విద్యార్థులు జాతీయ రహదారి దాటే క్రమంలో ఎన్నో ఏళ్లుగా చిన్న స్థాయి నుండి భారీవాహనాల వల్ల నిత్య ప్రమాదాలు,జీవన్మరణ సమస్యలు ఎదుర్కొంటున్న విషయం,అలాగే ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి అత్యవసర నిర్మాణంపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి,జి.వి.ఎం.సి.కమిషనర్ సాయి శ్రీకాంత్ వర్మ,జాతీయ రహదారుల రీజినల్ అధికారులు,ఢిల్లీ లోని ఎన్.హెచ్.ఎ.ఐ. ఉన్నతాధికారులు, రాష్ట్ర ఉన్నతాధికారులకు పలుమార్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నుండి లేఖలు సమర్పించడం జరిగిందని అన్నారు.

స్థానిక విద్యార్థులు, బాలలకు శత శాతం ఉపయుక్తంగా నిలవనున్న ఈ నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై పూర్తి శ్రద్ధ వహించి పనులకు శ్రీకారం చుట్టి బాలల హక్కుల పరిరక్షణకు ఇతోధిక శ్రద్ధ కనపర్చిన ఉత్తరాంధ్ర వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక, సహచర ప్రాంత అనుబంధ కార్పొరేటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, సిఎస్సార్ నిధులతో నిర్మాణానికి ముందుకొచ్చిన ప్రకాష్ ఆర్ట్స్ ప్రోజెక్ట్స్ ప్రతినిధులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్టు సీతారాం తెలిపారు.

అనకాపల్లి జిల్లాలో కోడి కత్తి దాడి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం నియోజకవర్గం బుచ్చయ్య పేట మండలం మంగళాపురంలో అధికార పార్టీ అండ దండలతో నిర్వహించిన కోడి పందాలు లో రెండు వర్గాలు మధ్య జరిగిన స్వల్ప ఘర్షణల్లో ఎస్సీ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే బుచ్చయ్య పేట మండలం మంగళా పురంలో అధికారిక అనుమతులు ఉన్నాయంటూ అధికార పార్టీ అండ దండలతో నిర్వహించిన కోడి పందాలు లో రెండు వర్గాలు మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. పెద్దలు కొందరు సర్ది చెప్పి పంపించేశారు. కానీ మళ్ళీ వడ్డాది దొర వీధి కి చెందిన కొరసాల శ్రీరామ్ ఉరఫ్ బాహుబలి కొంత మంది యువకులను ఆటోలో తన వెంట తీసుకెళ్లి, వెంకటేశ్వర మహల్ వద్ద ఒంటరిగా కనిపించిన ఎస్సీ యువకుడు తేజ పై కోడి కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో తేజ తీవ్రంగా గాయపడటంతో హుటాహుటిన చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ దాడులతో రెండు వర్గాలు బాహాబాహుకి దిగడంతో వడ్డాది గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. కొత్తకోట సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట ఎస్సై డి. ఈశ్వరరావు, పోలీస్ సిబ్బంది వడ్డాదిలో పరిస్థితిని అదుపు తప్పకుండా

చూస్తున్నారు. తేజ తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు బుచ్చయ్యపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో దాడికి పాల్పడ్డ కె.శ్రీరామ్ పరారీ లో ఉన్నట్లు తెలుస్తోంది దీనిపై బుధవారం వడ్డాది జంక్షన్లో పోలీసుల సమక్షంలో ఎస్సీ వర్గాలు మానవహారం చేపట్టాయి.

అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలి,ఎస్మా జీఓ నెంబర్ 2 ను రద్దు చేయాలని లేక పోతే అఖిల పక్ష రాజకీయ పార్టీలతో రాష్ట్ర బంద్ చేస్తాం మని సి.పి.ఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. పాడేరు లో లిసి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ అధ్వర్యంలో సి.పి.ఎం పార్టీ పాడేరు మండల కార్యదర్శి ఎల్. సుందరావు అధ్యక్షతలి న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో లిఅంగన్వాడీ కార్యకర్తల ఉద్యమానికి సంఘిబావం తెలుపుదాం - జగన్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఖండిద్దాంలి అనే పేరుతో సిపిఎం పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పి అప్పలనరస తీర్మానం ప్రవేశపెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరి వల్ల అంగన్వాడీ కార్యకర్తల సమ్మె చేస్తున్నారని, సమస్యలను పరిష్కరించడం జగన్ కు చిత్త శుద్ధి లేదని అన్నారు. రాష్ట్రం లో గత 37 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు గా రాజకీయ పార్టీలు నిలువలని అన్నారు. సంక్రాంతి పర్వదిన వంటి పండగ రోజుల్లో కూడా నడిరోడ్డులో నిరాహార దీక్షలు చేస్తూ సమ్మె కొనసాగించలా రాష్ట్ర ప్రభుత్వం వైఖరి సాగిందని రాష్ట్ర చరిత్రలో ఏనాడు పండగ సందర్భంగా ఇబ్బంది పెట్టిన పరిస్థితి లేదని అన్నారు. జగన్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యహరిస్తోంది నీ ఆరోపించారు.భవిష్యత్తులో లబ్ధి దారులు, ప్రజాసంఘాలు, ఇతర రాజకీయ పార్టీలతో సహకారం తీసుకొని అంగన్వాడి పోరాటానికి ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన అరకు పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ వంపులు గంగులయ్య, కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, లిబీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వండన్న లు మాట్లాడారు. సిపిఐ జిల్లా సమితి నాయకులు అమర్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రతిపక్షాలు ప్రోత్సహిస్తున్నాయని అనడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చించి సమస్యల పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన సతీషు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాద్రి, శ్రీను, స్వాములు, సుబ్రమణ్యం బాలకృష్ణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు,కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

దారాలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి బాలరాజు

విశాలాంధ్ర - సీలేరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసిపి సీనియర్ నాయకులు పసుపులేటి బాలరాజు బుధవారం కుటుంబ సభ్యులతో సహా దారకొండ శ్రీదారాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బాలరాజుకు ఘన స్వాగతం పలికారు. అరంతం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరాజు రాకతో దారకొండ సీలేరు నుడి అభిమానులు, కుటుంబ సభ్యులు వైసిపి కార్యకర్తలు దారాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా పోటీ చేయాలని, మీరు లేక మా ప్రాంతం అభివృద్ధిలో చాలా వెనుకబడి పోయిందని, మీరు ఎన్నికల్లో పోటీ చేస్తే మీ వెంట ఉండి గెలిపించుకుంటామని ఈ ప్రాంతీయులు ముక్తకంఠంతో కోరారు. అధిష్టానం అవకాశం ఇస్తే ఈసారి తప్పకుండా రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానని బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ పాంది ఒర్థో, కారే శ్రీనివాస్, వానపల్లి అప్పారావు, దారకొండ నుంచి గణేష్, రమేష్,

ఉమామహేష్, సుధాకర్, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు నియోజక వర్గంలో

కాంగ్రెస్, వైసీపీ అభ్యర్థులు సిద్ధం

విశాలాంధ్ర - చింతపల్లి: రాబోవు సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ అభ్యర్థుల ఎంపికపై అన్ని రాజకీయ పార్టీలు కసరత్తులు ప్రారంభించాయి. ఈ తరుణంలో కాంగ్రెస్, అధికార వైయస్సార్ కాంగ్రెస్‌లు అభ్యర్థుల ఎంపికలో దూకుడును ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మొట్ట మొదటి అభ్యర్థిగా పాడేరు నియోజక వర్గంలో పీ వీ టి జీ వర్గానికి చెందిన వంతల సుబ్బారావు పేరు దాదాపు ఖరారైన విషయం తెలిసిందే. అదే తరహాలో వైకాపాలో మొన్న జరిగిన నియోజకవర్గ అభ్యర్థుల, సమన్వయ కర్తల మార్పులో మత్స్యరాస విశ్వేశ్వర రాజును పాడేరు నియోజకవర్గ అభ్యర్థిగా ఆ పార్టీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించ డంతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో పాడేరు వైసిపి అభ్యర్థి ఎవరనే ఉత్కంఠకు తెర పడినట్లైయ్యింది. ఇక్కడ సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని అరకు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన అధిష్టానం, గత ఎన్నికలలో పాడేరు వైసిపి టిక్కెట్ ఆశించి, చివరి నిమిషం లో టిక్కెట్ కోల్పోయిన మత్స్యరాస విశ్వేశ్వర రాజును ఈ సారి పాడేరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించి, ఇచ్చిన మాటను వైకాపా నిలబెట్టుకుంది. గతంలో పాడేరు నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా గెలిచిన గిడ్డి ఈశ్వరి టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో, నియోజకవర్గంలో వైసిపిని ముందుం డి నడిపించే నాయకులు కరువయ్యారు. అటువంటి సమయంలో నియోజకవర్గ సమన్వయకర్తగా భాద్యతలు చేపట్టిన కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అనేక ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొని, పార్టీని ముందుండి నడిపించారు. ఆ తరువాత అనూహ్య పరిణామాల మధ్య పాడేరు నియోజకవర్గ సమన్వయకర్తగా పార్టీ బాధ్యతలు చేపట్టిన మత్స్యరాస విశ్వేశ్వర రాజు పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేశారు. ఆ సమయంలో పాడేరు అసెంబ్లీ టిక్కెట్ విశ్వేశ్వర రాజుకే వస్తుందని ఆయన వర్గీయులంతా భావించారు. కానీ అధిష్టానం మొదట పార్టీని నిలబెట్టిన భాగ్యలక్ష్మికి టిక్కెట్ కేటాయించి, పార్టీ అధికారంలోకి రాగానే తప్పక న్యాయం చేస్తామని విశ్వేశ్వర రాజును ఒప్పించింది. నాడు అయనకు ఇచ్చిన మాట ప్రకారం నేడు ఆయనను పాడేరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా, అభ్యర్థిగా ప్రకటించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. ఆయన నియామకంతో నియోజకవర్గంలో ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. గత ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన భాగ్యలక్ష్మి కన్నా అధిక మెజారిటీతో విశ్వేశ్వర రాజును గెలిపించి తీరుతామని పార్టీ శ్రేణులు దీమా వ్యక్తం చేస్తున్నారు. అనూహ్య పరిణామాలు జరిగితే తప్పా దాదాపుగా పాడేరు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థులుగా కాంగ్రెస్ నుంచి వంతల సుబ్బారావు, వైకాపా నుంచి మత్స్యరాస విశ్వేశ్వర రాజుల పేర్లు ఖరారయ్యాయి. వీరిపై పోటీకి ఇతర పార్టీల నుంచి ప్రత్యర్థులు ఎవరనేది వేచి చూడాల్సి ఉంది.

జనసేనలో పలువురు చేరికలు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో కణమాం గ్రామపంచాయతీ నుండి బుధవారం జనసేన రూరల్ పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి ఆధ్వర్యంలో సుమారు 30 మంది నాయకులు తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల చేతుల మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సమీక్ష సమావేశంలో భాగంగా సందీప్ మాట్లాడుతూ రోజురోజుకు జనసేన పార్టీకి ఆదరణతో పాటు బలం చేకూరుతుందని జనసేన పార్టీనీ బలంగా ముందుకు వెళ్లడానికి ఇది శుభ పరిణామం అని రాబోయే రోజుల్లో 2024 లో భీమిలిలో జనసేన జెండాను ఎగరవేస్తున్నామని ప్రతి ఒక్క జనసైనికులు కష్టపడి ఈ 90 రోజులు పనిచేయాలని తెలిపారు అలాగే త్వరలో పోలింగ్ బూత్ కమిటీలు ఏర్పాటు చేయుచున్న నేపద్యంలో నాలుగు రోజుల్లో పూర్తి నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శి మజ్జి శ్రీను, వార్డు అధ్యక్షులు శ్రీనుబాబు, మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, ఉపాధ్యక్షులు శివకృష్ణ,బాలు, సెక్రటరీలు డాక్టర్ సన్యాసిరావు, గోవింద్, బంగారు నాయుడు, నాయకులు గనిశెట్టి లోకేష్, వార్డ్ మెంబర్ అప్పలసూరి, అప్పలరాజు, గంగరాజు, గిరిరాజు ,నరేష్, తరుణ్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు 19న చలో విజయవాడ



విశాలాంధ్ర - ఆనందపురం: జనవరి 19న విజయవాడలో జరగబోయే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వేలాదిగా తరలిరావాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాటు చేసిన దేశం లో ఎత్తైన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దేశానికి తలమానికంగా నిలుస్తుందని భీమిలి డివిజన్ ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ దుమ్మెద అప్పలసూరి తెలిపారు .ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో నిర్మించిన సామాజిక న్యాయ మహా శిల్పం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దె అని ఈనెల 19న అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, శాసనసభ్యులు అవంతి, శ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు విక్టరప్రసాద్ ప్రకటన ద్వారా తెలియజేశారని దమ్మెద అప్పలసూరి తెలియజేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర , నలుమూలల నుండి , అంబేద్కర్ వాదులు జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు పాల్గొఅంబేద్కర్ వాదులు జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు పాల్గొనాలని ఆనందపురం మండలం నుండి ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దేవరాపల్లి: ఈనెల 19న విజయవాడ నగరంలోని చారిత్రాత్మకమైన స్వరాజ్య మైదానంలో విశ్వ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ,స్మృతివనం ప్రారంభోత్సవం జరుగుతుందని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు తెలిపారు. అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 400 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ కాంస్య విగ్రహం, స్మృతివనం సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అట్టడుగు వర్గాలకు అగ్ర పీఠం వేసి గౌరవిస్తున్నారని తెలిపారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదల కోసం సీఎం జగన్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. మహెూన్నత ఆశయంతో సీఎం జగన్ విజయవాడ నడిబొడ్డున సామాజిక న్యాయ మహాశిల్పంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతి వనం, విగ్రహావిష్కరణ మహెూత్సవానికి అంబేద్కర్ వాదులు , ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాటపల్లి అప్పారావు విజ్ఞప్తి చేశారు.

తొలి ఎన్ఎఫ్ఓను విడుదల చేసిన ఓల్డ్ బ్రిడ్జ్ మ్యూచువల్ ఫండ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఓల్డ్ బ్రిడ్జ్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసిన ఓల్డ్ బ్రిడ్జ్ మ్యూచువల్ ఫండ్, దాని తొలి ఈక్విటీ నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ ఎఫ్ ఓ) - 'ఓల్డ్ బ్రిడ్జ్ ఫోకస్డ్ ఈక్విటీ ఫండ్,' (గరిష్టంగా 30 స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్ (మల్టీ క్యాప్) పరిచయంతో డైనమిక్ ఇండియన్ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో అడుగుపెట్టింది. ఈ ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ పథకం పెట్టుబడిదారులకు జాగ్రత్తగా ఎంపిక చేసిన కంపెనీల వృద్ధి సామర్థ్యంలో పాల్గొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎన్ఎఫ్ఓ జనవరి 17, 2024 నుండి జనవరి 19, 2024 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంటుంది. ఈ ఫండ్‌ను అనుభవజ్ఞులైన పెట్టుబడి నిపుణులు కెన్నెత్ ఆండ్రేడ్, తరంగ్ అగర్వాల్ నిర్వహిస్తారని ఓల్డ్ ఓల్డ్ బ్రిడ్జ్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపక డైరెక్టర్ కెన్నెత్ ఆండ్రేడ్ తెలిపారు.

పెద్దిపాలెంలో తీర్థ మహెూత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో పెద్దిపాలెం గ్రామంలో ప్రతి ఏటా సంప్రదాయ బద్ధంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రమణమ్మ తల్లి తీర్థ మహెూత్సవంలో భాగంగా భక్తులు రమణమ్మ పేరంటాలకు భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమలు చెల్లించారు. ఈ తీర్థ మహెూత్సవాన్ని పురస్కరించుకొని భోగి సంక్రాంతి కనుమ ఈ మూడు రోజుల్లో పిల్లలకు యువకులకు ఆడపడుచులకు ముగ్గులు పోటీ క్రికెట్ కబడ్డీ రన్నింగ్ వివిధ రకాలైన సాంప్రదాయ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ఏ ఎస్ పి అనిల్ కుమార్ ఏజిపి చిన్నయ్య పాత్రుడు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు , విశాఖపట్నం జిల్లా విఆర్ఓ ల సంఘం అధ్యక్షుడు పోతిన వెంకట అప్పారావు, కూరాకుల వెంకటేశు, కూరాకుల మురళి, గుండు నానాజీ పల్లి పైడి సత్యం, మరుపిళ్ళ ప్రసాద్, మరుపిల్ల వెంకటేష్, మరుపిల్ల శ్రీనివాసరావు సారిక ఆదినారాయణ, పల్లి పైడి, సత్యం ఆకుల, జగదీశ్వర్ రావు, గుండు గోవిందరావు ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మరుపిళ్ళ పద్మజ, గ్రామ సర్పంచ్ బావిశెట్టి భారతమ్మ పాల్గొన్నారు. ఈ తీర్థ మహెూత్సవాలు ప్రతీ ఏటా నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు బావిశెట్టి రాజు పేర్కొన్నారు.

నేడు విశాఖకు ఎన్నికల జాబితా పరిశీలకులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా ఎన్నికల జాబితా పరిశీలకులు, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జె. శ్యామలరావు గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు విశాఖపట్టణం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్వోలు, ఇతర అధికారులతో ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఈసీ ఆదేశాలతో తహశీల్దార్లు బదిలీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏపీలో పలువురు తహశీల్దార్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జోన్ -1(ఉత్తరాంధ్ర జిల్లాలు) తో పాటు ఇతర జోన్‌లలో కూడా బదిలీ జరిగాయి. జోన్ -1లో 9 మంది ఎమ్మార్వోలను బదిలీ చేస్తూ సీసీఎల్ఏ కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది. రెండు సంవత్సరాలు ఒకే చోట పని చేసిన వారిని, సొంత జిల్లా కు చెందిన వారిని బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో బదిలీ అయిన తహసీల్దార్లు సంబంధిత కలెక్టర్లకు రిపోర్టు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఈనెలాఖరులో మరికొందరిని బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



విశాలాంధ్ర - మాకవరపాలెం: పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో ఆనందంగా సాగింది. మాకవరపాలెం ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రాచపల్లి జంక్షన్‌లోని కామేశ్వరమ్మ ఆలయం వద్ద సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వారంతా ఆనందంగా గడిపారు. చదువుకున్న సమయంలోని తీపి గురుతులను నెమరువేసుకుని ఉల్లాసంగా గడిపారు. తమతో చదువుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తోటి విద్యార్థులకు సాయం అందించేందుకు నిర్ణయించారు. ఈ సమ్మేళనంలో 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కోలాటం బృందానికి సౌండ్ సిస్టం వితరణ

విశాలాంధ్ర - పరవాడ: పెదముషిడివాడ పంచాయితీ పచ్చిగోరువానిపాలెం కోలాటం బృందానికి అదే పంచాయితీకి చెందిన జనసేన నాయకుడు కరణం నర్సింగరావు సౌండ్ సిస్టం వితరణ చేసారు. మంగళవారం రాత్రి గండివానిపాలెంలో జరిగిన కార్యక్రమంలో కోలాటం మహిళలకు నర్సింగరావు సౌండ్ సిస్టంను అందజేసారు. పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న నర్సింగరావును ఈ సంధర్భంగా గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

37వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండల కేంద్రంలో అంగన్వాడీలు సమ్మె కొనసాగించారు. బుధవారం నాటికి 37వ రోజులకు చేరింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 37 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గడుతూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

షారూఖ్ ఖాన్ టైడ్‌ను 'అస్లీ/రియల్ ఎస్ఆర్‌కే - స్టెయిన్ రిమూవల్ కింగ్'గా సిఫార్సు

విశాలాంధ్ర - విశాఖపట్నం; ప్రపంచంలో నెంబర్ వన్ డిటర్జెంట్ బ్రాండ్ టైడ్.. టైడ్ మాటిక్ లిక్విడ్, టైడ్ పాడ్స్ వంటి కొత్త వాష్ కేర్ ను ప్రారంభించింది. ఈ సందర్భంగా బాలీవుడ్ నటుడు షారూఖ్ ఖాన్ ను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో సూపర్ స్టార్ టైడ్‌ను 'అస్లీ/రియల్ ఎస్ ఆర్ కే - స్టెయిన్ రిమూవల్ కింగ్'గా సిఫార్సు చేశారు. టైడ్‌తో ఈ సహకారం కేవలం బ్రాండ్‌ను ఆమోదించడం మాత్రమే కాదని, ఇది పరిపూర్ణ భాగస్వామ్యం అన్నారు. టైడ్ మెరుగైన పనితీరు, మరకలను తొలగించే సామర్థ్యం వినియోగదారుల లాండ్రీ అవసరాలను తీరుస్తుందని పీ , జీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, వైస్ ప్రెసిడెంట్ ముక్తా మహేశ్వరి తెలిపారు. షారూఖ్ ఖాన్‌తో భాగస్వామ్యం, స్టెయిన్ రిమూవల్ కింగ్‌గా న్యూ అండ్ ఇంప్రూవ్డ్ టైడ్‌ని ఆమోదించడం పట్ల సంతోషిస్తున్నామని తెలిపారు. టైడ్ వినియోగదారులకు అత్యంత ముఖ్యమైన చోట ప్రతిరోజూ ఆహ్లాదపరిచే లాండ్రీ సొల్యూషన్‌లను అందించడంపై దృష్టి సారించిందన్నారు. లోతుగా ఉన్న మరకలను తొలగించడానికి, కష్టతరమైన మరకలపై అత్యుత్తమ శుభ్రతను అందించడానికి టైడ్ అప్‌గ్రేడ్ చేయబడిందన్నారు. టైడ్‌ని 'అస్లీ/రియల్ ఎస్ ఆర్ కే - స్టెయిన్ రిమూవల్ కింగ్'గా సిఫార్సు చేసినందుకు హ్యాపీగా ఉందని పేర్కొన్నారు .

అనధికార నిర్మాణాలకు అడ్డాగా దేశపాత్రునిపాలెం

- విచ్చలవిడిగా అనుమతుల్లేని నిర్మాణాలు
- ఆమ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు

విశాలాంధ్ర - పరవాడ; జీవీఎంసీ 79వార్డు పరిధి దేశపాత్రునిపాలెం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. ఈ గ్రామంలో ఎక్కడ బడితే అక్కడ విచ్చలవిడిగా అనుమతుల్లేని నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకున్న నాధుడే కనిపించలేదు. టౌన్ ప్లానింగ్ విభాగం పడకేయడంతో ఎవరు బడితే వారు ఎక్కడ బడితే అక్కడ ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. చివరకు మాస్టర్ ప్లాన్ రోడ్డులో కూడా భారీ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోని దుస్థితిలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారు. ముఖ్యంగా గాజువాక-యలమంచిలి ప్రధాన రహదారిని ఆనుకుని మాస్టర్ ప్లాన్‌రోడ్డులో ఎలాంటి అనుమతుల్లేని ఓ భారీ నిర్మాణం జరిగింది. ఆనిర్మాణం పూర్తయి బకాసుర పేరుతో వాణిజ్య సముదాయంగా మారిపోయింది. పక్కనున్న గెడ్డ స్థలం కూడా ఆక్రమణకు గురైంది. సచివాలయం సమీపంలోనే జరిగిన ఈ అక్రమ నిర్మాణంపై కొంతకాలంగా సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ కృష్ణకు పిర్యాదు చేస్తున్నప్పటికీ అస్సలు స్పందించనేలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే సుబ్బలక్ష్మినగర్ లే అవుట్ సమీపంలో అనుమతుల్లేని మూడు రేకుల షెడ్లు, శేషాద్రినగర్ సమీపంలో మరో రేకుల షెడ్డు ఇలా మరికొన్ని చోట్ల పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఆమ్యామ్యాల మత్తులో జోగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పంధించి మాస్టర్ ప్లాన్‌రోడ్డులోని అనధికార నిర్మాణంతో పాటు మరో కొన్ని చోట్లు జరిగిన అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..

టెస్టు మ్యాచ్ కోసం జోరుగా ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు

విశాలాంధ్ర - పీఎం పాలేం: ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరగనున్న భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య 2వ అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ కోసం అన్ని రకాల టిక్కెట్లు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఉంచినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయంపై బుధవారం ఒక పత్రికలో తప్పుడు వివరాలతో ప్రచురితమైన వార్తను ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ టికెట్లు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభించినట్లు వెల్లడించారు.

ఆన్‌లైన్‌లో రెండు రోజుల్లో 3 వేల టికెట్ల విక్రయం..

పేటీఎం యాప్ లేదా insider.in అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా రెండు రోజుల్లోనే (15, 16 తేదీల్లో) 3 వేల టికెట్లు విక్రయించాము. ఆన్‌లైన్‌లో ఒక రోజు మ్యాచ్ కోసం రూ. 100, రూ. 200, రూ. 300, రూ. 500 విలువ చేసే టిక్కెట్లు, అదేవిధంగా సీజన్ మొత్తానికి (5 రోజులకు కలిపి) రూ. 400, రూ. 800, రూ.1,000 విలువ చేసే టికెట్లు అందుబాటులో ఉన్నాయి. రూ. 1,500 టికెట్లు ఆన్‌లైన్‌లో అయిపోయినప్పటికీ ఆఫ్‌లైన్ ద్వారా విక్రయించే కౌంటర్లలో కొనుగోలు చేయొచ్చని తెలిపారు.

ఆప్షన్ ఎంచుకోవాలి..

ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసేవారు insider.in అనే వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే అందులో సీజన్ పాస్, 'డే' (రోజు వారీ) టికెట్లకు సంబంధించి రెండు ఆప్షన్లు కన్పిస్తాయి. సీజన్ టికెట్లు కావాలనుకునేవారు సీజన్ పాస్ ఆప్షన్, రోజు వారీ టికెట్ల కోసం 'డే' ఆప్షన్‌ను ఎంచుకోవాలని సూచించారు.

26వ తేదీ నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు..

టెస్టు మ్యాచ్ కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 15వ తేదీ నుంచి టికెట్లు విక్రయాలు ప్రారంభించామని, ఆఫ్‌లైన్ ద్వారా ఈ నెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం, 26 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు.

రాష్ట్రంలోని క్రికెట్ క్లబ్ క్రీడాకారుల కోసం (రాయితీపై) 2,850 టికెట్లు

10 వేల మంది విద్యార్థులకు ఉచితంగా ఎంట్రీ..

రోజుకు రెండు వేల మంది చొప్పున ఐదు రోజులకు 10,000 మంది విద్యార్థులకు ఉచిత ఎంట్రీ ఇస్తాము.

అయితే విద్యార్థులు ఐడీ కార్డులు తప్పనిసరిగా తీసుకరావాలి.

క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రాయితీపై టికెట్లు..

రాష్ట్రంలోని 2,850 మంది క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రాయితీపై రూ. 250లకు ఐదు రోజుల పాటు మ్యాచ్‌ను తిలకించే అవకాశం కల్పించాము. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా లోయర్ పెవిలియన్ సీజన్ టికెట్లను విశాఖపట్నంలో కేవలం రూ. 1500లకు అందుబాటులో ఉంచినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగులలో సంక్రాంతి సందర్భంగా భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మోదకొండమ్మ శతకం పట్టు వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోగి పండుగ నాడు గాలిపటాల పోటీలు, మాడుగుల మాజీ సర్పంచ్ మండల జయ శ్యామలరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మాడుగులలో కరోనా సమయంలో అనేక రకాలుగా సేవలు అందించిన పది మంది ఆశా కార్యకర్తలకు ఘనంగా పసుపు కుంకుమ చీర జాకెట్టు అందించి సత్కరించారు. అనంతరం మండల స్థాయిలో షటిల్ టోర్నమెంట్లో పొంగలిపాక. మాడుగుల టీములు మొదటి రెండు మూడు బహుమతులు సాధించడంతో వారికి బహుమతులు అందించారు. సందర్భంగా చిన్నారులచే సంప్రదాయ దుస్తుల ప్రదర్శన తో పాటు పాటల పోటీలు పద్యాలు చిన్నారుల నృత్యాలు నీతి వాక్యాలు లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు తెలుగు సంక్రాంతి విశేషాలు గురించి మాట్లాడడంతో మాడుగుల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాలను జయప్రదం చేశారు. అనంతరం కనుమ పండుగ నాడు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలకు ముందుగా మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, మండల సతీష్, తవ్వా సన్యాసయ్య శెట్టి, కోడూరు కొండలరావు మాస్టారు, మొవ్వ బుచ్చయ్య చౌదరి, భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాలలో శ్రీ శివయ్య స్కూల్, వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్, శ్రీవిజ్ఞాన్ స్కూల్, ఆర్.సి.యం పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థులు ప్రదర్శించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఉపాధ్యాయులు బొమ్మిశెట్టి సూరిబాబు. వరలక్ష్మి కుమార్తెలు భవ్య. భావన. వీరిద్దరి దేశభక్తి గేయాలు ఆలపించారు. ఉషా టీచర్ మనుమరాలు కె.నిత్య, బండా సత్యారావు మనుమరాలు జ్యోత్స్న భవధారిణి చేసిన కూచిపూడి భరతనాట్యం నృత్యాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో వినస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు కృష్ణం వందే జగద్గురు దశావతారాలు పాటకు విద్యార్థులు రకరకాల వేషాలు ధరించడంతో అందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అలాగే శివయ్య స్కూల్, శ్రీవిజ్ఞాన్ స్కూల్, ఆర్.సి.యం పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రకరకాల సంక్రాంతి పాటలతో నృత్యాలు చేస్తూ సంక్రాంతి కళ తీసుకువచ్చారు. వీరందరికీ భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాలువాలు కప్పి అమ్మవారి మెమొంటో అందించి ఘనంగా సత్కరించారు. గత పది సంవత్సరాలుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భారత నిర్మాణ సేవ టెస్ట్ సభ్యులు తెలిపారు.

గిరి గ్రామాలలో సంక్రాంతి పర్వదిన శోభ

తప్పట మ్రోగిస్తూ ప్రజలను ఉత్సాహపరిచిన మాజీ మంత్రి బాలరాజు

విశాలాంధ్ర - చింతపల్లి :- సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గిరి గ్రామాలలో సంక్రాంతి పర్వదిన శోభ సంతరించుకుంది. తెలుగు లోగిళ్లలో గడచిన మూడు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను జరుపుకున్నారు.

నాలుగవ రోజైన బుధవారం ముక్కనుమ ను పురస్కరించుకొని గిరి గ్రామాలలో ఆయా గ్రామస్తులంతా ఏకమై గ్రామ గ్రామాన పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులతో కలిసి సాంప్రదాయ నృత్య వేడుకలతో సంభ్రమాశ్చర్యాల నడుమ విందులు ఏర్పాటు చేసుకుని పండగ వేడుకలు జరుపుతున్నారు.

ఈ క్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు తప్పేట మ్రోగిస్తూ దింసా నృత్యం చేస్తున్న వారిని ఉత్సాహపరిచారు.

అధునాతన టీవీలతో 'ఫ్యూచర్ ఫెస్ట్' ప్రకటించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర -విశాఖ సిటీ : భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, నియో క్యూ ఎల్‌ఈడి 4 కే, 8 కే, ఓ ఎల్‌ఈడి, క్యూఎల్‌ఈడి, క్రిస్టల్ 4 యూహెచ్డీ టీవీలు వంటి తన ప్రీమియం, 55-అంగుళాలు, అంతకంటే ఎక్కువ పెద్ద స్క్రీన్ టెలివిజన్‌లపై వినియోగదారులకు అద్భుతమైన ఆఫర్లు, ఆకర్షణీ యమైన క్యాష్‌బ్యాక్‌లను అందించడానికి 'ది ఫ్యూచర్ ఫెస్ట్'ని ప్రకటించింది. 'ది ఫ్యూచర్ ఫెస్ట్' అనేది ఈ గణ తంత్ర దినోత్సవం రోజున డాల్బీ అట్మాస్, న్యూరల్ ఏఐ క్వాంటం ప్రాసెసర్, ఏ ఐ అప్‌స్కేలింగ్‌తో సినిమాటిక్ ఆడి యో-విజువల్ అనుభవం యొక్క భవిష్యత్తుకు అప్‌గ్రేడ్ కావడానికి వినియోగదారులకు ఒక గొప్ప అవకాశం. ఇది జనవరి 31, 2024 వరకు అమలులో ఉంటుందని సామ్‌సంగ్ ఇండియా విజువల్ డిస్‌ప్లే బిజినెస్ విభాగ ఉపాధ్యక్షులు మోహన్ దీప్ సింగ్ తెలిపారు.

పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తా

విశాలాంధ్ర - చింతపల్లి :- జనసేన పార్టీ చింతపల్లి మండల అధ్యక్షునిగా వంతల బుజ్జిబాబు నియమితులయ్యారు. ఆ పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ మండల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా చింతపల్లి మండల అధ్యక్షుడుగా వంతల బుజ్జి బాబుని నియమిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు కొణెదల పవణ్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, వంపూరి గంగులయ్య, ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి డా,, వంపూరు గంగులయ్య లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజక వర్గంలో జనసేన పార్టీని. మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అదే క్రమంలో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని, పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగిస్తానని అన్నారు.

సైతారుపేటలో ముగ్గులు పోటీలు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో సైతారు పేట గ్రామంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చెయ్యగా బహుమతులు కోసం సర్పంచ్ రావి రమణబాబు, చిందాడ శ్రీను ఆర్థిక సాయం చేశారు. గ్రామంలోని మహిళలు గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలాగా ముగ్గులను వేయడం జరిగింది. ఈ ముగ్గులు పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన లక్కోజు దుర్గ కు 10 వేల రూపాయలు, రెండవ స్థానం కే. నాగలక్ష్మి 5000 రూపాయలు, మూడవ స్థానం ముత్తుర్తి దేవి 3000 రూపాయలు, నాలుగో స్థానం పి.నాగ తేజ 2000 రూపాయలు, ఐదో స్థానం ఎం. హాసిని 1000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావి రమణబాబు, ఎంపీటీసీ సేనాపతి రాము, మాజీ సర్పంచ్ వీసం గోవిందు, గ్రామ పెద్ద వీసం అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

37వ రోజుకు చేరిన అంగన్వాడీల దీక్ష

విశాలాంధ్ర -మారేడుమిల్లి: 37వ రోజుకు చేరుకున్న అంగన్వాడి సమస్యల పరిష్కారానికి చేపట్టిన దీక్షలో మద్దతుగా వేటకురు సర్పంచ్ ఈతపల్లి మల్లేశ్వరి మాట్లాడారు. ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని మీ అంగన్వాడి సమస్యలపైన నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తించినందుకు మీ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రస్తుతం ప్రజలకు ఉన్న వజ్రాయుధం ఓటు హక్కు అని దాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని , గద్దదించాలని ఆమె పిలుపునిచ్చారు.

గోవాడ సుగర్స్‌లో పాత బకాయిలు చెల్లింపులు

విశాలాంధ్ర - చోడవరం : గోవాడ సుగర్స్ సభ్య రైతులకు బకాయి పడిన పాత చెల్లింపులను టన్నుకు రూ.321.85లు చొప్పున రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేస్తున్నట్లు ఎం.డి. వి.సన్యాసి నాయుడు తెలిపారు. ఈ నెల 12 వ తేదీన ప్రభుత్వం రూ.12కోట్ల 80 లక్షల రూపాయలను గ్రాంట్ గా విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే కార్మికులకు నవంబర్ నుంచి బకాయి పడిన వేతనాలను వారి ఖాతాలకు జమ చేశామన్నారు. 2023-24 క్రషింగ్ సీజన్ లో ఇప్పటివరకు 37 వేల 450 మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ ఆడామన్నారు. 23వేల 026 క్వింటాళ్ల పంచదార దిగుబడి అయ్యిందని తెలియజేశారు. కో జనరేషన్ ద్వారా ఇప్పటి వరకు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు.

నేడు ఎన్టీఆర్ వర్ధంతి సభ

విశాలాంధ్ర - ఎటపాక: యన్టిఆర్ వర్ధంతి సభను విజయవంతం చేయాలనీ టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ ప్రకటనలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో జనవరి 18 గురువారం నెల్లిపాక సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 10:30 గంటలకు అన్న శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సభను నివాళులు అర్పిస్తామని తెలిపారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 59 వ వార్డ్‌లో ములగాడ హౌసింగ్ కాలనీ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న సచివాలయంలో వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ సురేష్, వార్డ్ ప్రెసిడెంట్ రేవళ్ల సత్యనారాయణ సమక్షంలో పారిశ్రామిక ప్రాంతంలో 7 వార్డులకు సంబంధించిన అర్హులైన అక్క చెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాలను పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారా ఆనంద్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన జగనన్న కు పశ్చిమ నియోజకవర్గం అక్కచెల్లెమ్మల తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములగాడ తహసిల్దార్ డి.వీరభద్రరావు, వార్డు కార్పొరేటర్లు, వి వి సురేష్, బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు ,క్లస్టర్ మండల అధ్యక్షులు అంగ రాంప్రసాద్, జే సి ఎస్ కన్వీనర్లు విల్లా కన్న బాబు, బోగవెల్లి నాగభూషణం,వార్డు అధ్యక్షులు రెవల్లు సత్యనారాయణ, దాట్ల శ్రీనివాసరాజు, ఆడారి హరీష్, కనకమహాలక్ష్మి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మళ్ళ దనలత,పార్టీ సీనియర్ నాయకులు పెంటా రావు, గాలి సన్యాసిరావు, ఎం.ఎం. నాయుడు,కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

తొలి ఎన్‌ఎఫ్‌ఓను విడుదల చేసిన ఓల్డ్ బ్రిడ్జ్ మ్యూచువల్ ఫండ్

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ఓల్డ్ బ్రిడ్జ్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసిన ఓల్డ్ బ్రిడ్జ్ మ్యూచువల్ ఫండ్, దాని తొలి ఈక్విటీ నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ ఎఫ్ ఓ) - 'ఓల్డ్ బ్రిడ్జ్ ఫోకస్డ్ ఈక్విటీ ఫండ్,' (గరిష్టంగా 30 స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్ (మల్టీ క్యాప్) పరిచయంతో డైనమిక్ ఇండియన్ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో అడుగుపెట్టింది. ఈ ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ పథకం పెట్టుబడిదారులకు జాగ్రత్తగా ఎంపిక చేసిన కంపెనీల వృద్ధి సామర్థ్యంలో పాల్గొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ఎన్‌ఎఫ్‌ఓ జనవరి 17, 2024 నుండి జనవరి 19, 2024 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంటుంది. ఈ ఫండ్‌ను అనుభవజ్ఞులైన పెట్టుబడి నిపుణులు కెన్నెత్ ఆండ్రేడ్ మరియు తరంగ్ అగర్వాల్ నిర్వహిస్తారని ఓల్డ్ ఓల్డ్ బ్రిడ్జ్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపక డైరెక్టర్ కెన్నెత్ ఆండ్రేడ్ తెలిపారు.

జైభారత్ పార్టీ భీమిలి కన్వీనర్‌గా అనిల్ కుమార్

విశాలాంధ్ర - పీఎం పాలేం: విశాఖ జిల్లా భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గా మధురవాడ నగరంపాలెం గ్రామానికి చెందిన ఇల్లిపిల్లి అనిల్ కుమార్ నియమితులయ్యారు. విజయవాడలోని జైభారత్ నేషనల్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ఈ ఉత్తర్వులను జారీ చేశారు. అనిల్ కుమార్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంటెక్, పిహెచ్ డి చేసిన అనిల్ కుమార్ విద్యావంతుడిగా జైభారత్ పార్టీ ఆశయాలను యువతలోకి అత్యంత ప్రభావవంతంగా తీసుకెళతారని పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు, రాష్ట్ర కో-ఆర్డినేటర్ రవికిరణ్ పాల్గొన్నారు.

మిలాన్ - 2024 వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్ లుగా జరగనున్న మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున సూచించారు. స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నేవీ, ఎయిర్ పోర్టు, పోర్ట్ అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా మిలాన్ - 2024 ఇన్‌ఛార్జి, నేవల్ కమోడో సిరజ్ అజాద్ 12వ ఎడిషన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19 నుంచి 23వ తేదీ వరకు హార్బర్ ఫేజ్, 24 నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్ మిలాన్ -2024 కార్యక్రమాలు జరుగుతాయని, దీనికి దేశ విదేశాల నుంచి అతిథులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. 50 విదేశీ నౌకలు, 40 వరకు యుద్ధ నౌకలు, సబ్ మెరైన్లు మిలాన్ వేడుకల్లో భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో దేశ, విదేశాల నుంచి వచ్చే నౌకలు విశాఖపట్టణం పోర్టు, నేవల్ డాక్ యార్డుకు చేరుకుంటాయని చెప్పారు. 19వ తేదీన విదేశీ ప్రముఖులు నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. 21వ తేదీ నుంచి ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని దానిలో భాగంగా 21వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి విచ్చేస్తున్నారని వెల్లడించారు. నేవల్ ఆడిటోరియం సముద్రికలో 21న హార్బర్ ఫేజ్ వేడుకలు ప్రారంభమవుతాయని సిరజ్ అజాద్ వివరించారు. అలాగే కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేతుల మీదుగా నేవల్ బేస్ లో అదే రోజు సాయంత్రం మిలాన్ విలేజ్ ప్రారంభోత్సవం కూడా ఉంటుందన్నారు. 22వ తేదీన ఉప రాష్ట్రపతి విచ్చేస్తున్నారని నేవల్ ఆడిటోరియం సముద్రికలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. అదే రోజు సాయంత్రం బీచ్ వేదికగా జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేసి వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా ఫిబ్రవరి 19 నుంచి 23వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హార్బర్ ఫేజ్ (ఆర్.కె. బీచ్ ప్రాంతంలో జరిగే) మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వీవీఐపీ, వీఐపీ రక్షణ ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు చెప్పారు. ప్రజలు వీక్షించేందుకు అనువుగా బీచ్ ఏరియాలో బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి, బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏర్పాట్లలో భాగంగా ముందుగా ఆయా విభాగాల అధికారులు వేడుకలు జరిగే ప్రాంతాల్లో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. సీసీ టీవీ కెమెరాలు, ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఏపీఐఐసీ, ఏయూ గ్రౌండ్స్‌లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుందరీకరణ పనులు చేపట్టాలని, విశ్వప్రియ ఫంక్షన్ హాలు, విశాఖ మ్యూజియంలో కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా రోజుల్లో సముద్రంలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండా మత్స్యకారులకు ముందుగానే సమాచారం అందించి అప్రమత్తం చేయాలని మత్స్యశాఖ జేడీకి సూచించారు. డ్రోన్లు, గాలిపటాలు ఎగుర వేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు రానున్న నేపథ్యంలో ఎలాంటి లోపం జరగకుండా అన్ని విభాగాల అధికారులు, నేవీ అధికారులు సమన్వయం వహించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని, వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. బీచ్ రోడ్లో శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అతిథులను ఆకర్షించేలా నిర్వహించాలన్నారు. అతిథులకు నగరంలో పలు పర్యాటక ప్రాంతాలను చూపించాలని, సంబంధిత ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. సమావేశంలో కమోడో రాజ్ నీష్ శర్మ, పలువురు నేవీ కమాండర్లు, లెఫ్టినెంట్ కమాండర్లు, డీసీపీ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, డీఎఫ్ వో, వీఎంఆర్డీఏ సెక్రటరీ, జీవీఎంసీ ఈఈ, మత్స్యశాఖ జేడీ, సమాచార పౌర సంబంధాల శాఖ జేడీలతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.